సాక్షి
విశాఖపట్నం
ఆదివారం । 11 । మే । 2025


ఎటువంటి సహాయం కావాలన్నా అడగొచ్చు 10లో


శ్రీకాకుళం రోడ్-చర్లపల్లి మధ్య ప్రత్యేక రైళ్లు 10లో


లోకోషెడ్‌లో ఈస్ట్‌కోస్ట్ రైల్వే జీఎం తనిఖీలు 10లో

న్యూస్‌రీల్

కార్యకర్తలకు అండగా ఉంటా..

వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు కె.కె.రాజు



స్థానిక సమస్యలపై పార్టీ నాయకులు, కార్యకర్తలతో చర్చిస్తున్న కె.కె.రాజు

తాటిచెట్లపాలెం: వైఎస్సార్ సీపీ కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కె.కె.రాజు భరోసా కల్పించారు. పార్టీ బలోపేతానికి అందరినీ సమన్వయం చేసుకుని ముందుకు సాగాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం మద్దిలపాలెంలోని పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వార్డుల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ, పార్టీ కార్యాలయంలో ప్రతి రోజూ అందుబాటులో ఉంటానని, వైఎస్సార్ సీపీ కార్యకర్తలెవరికి ఏ సమస్య వచ్చినా అండగా నిలుస్తానన్నారు. వార్డుల్లో ప్రజా సమస్యలపై సమన్వయంతో కలిసి పోరాడాలని.. అధికారులు స్పందించి ఆ సమస్య పరిష్కారం అయ్యే వరకు ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు కృషి చేయాలని సూచించారు. అలాగే పార్టీ బలోపేతానికి పాటుపడాలని పిలుపునిచ్చారు.

14వ పోప్‌గా లియో నియామకంపై హర్షం



మాట్లాడుతున్న విశాఖ అగ్రపీఠాధిపతి డాక్టర్ ఉడుముల బాల

డాబాగార్డెన్స్: రోమన్ క్యాథలిక్ మిషన్‌కు 267వ జగద్గురువుగా, పరిశుద్ధ 14వ పోప్‌గా లియో నియామకంపై విశాఖ అగ్రపీఠాధిపతి డాక్టర్ ఉడుముల బాల హర్షం వ్యక్తం చేశారు. సెయింట్ ఆంథోనీ చర్చి ప్రాంగణం, ఆర్చి బిషప్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఉడుముల బాల మాట్లాడారు. పోప్ ఫ్రాన్సిస్ ఇటీవల దైవ సన్నిధికి చేరిన నేపథ్యంలో వాటికన్ అధిపతిగా, పునీత పేతురు వారసుడిగా లియో నియమితులయ్యారన్నారు. నూతనంగా ఎన్నికైన పోప్‌కు విశాఖ అగ్రపీఠం తరఫున శుభాకాంక్షలు తెలిపారు. లియో 2015లో పీఠాధిపతిగా, 2023లో కార్డినల్‌గా వ్యవహరించారన్నారు. నూతన పోప్ భారత్ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తారని, ఆయన పాలనలో భారత్‌ను దర్శిస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని అన్ని చర్చిల్లో వారం రోజుల పాటు దేవునికి కృతజ్ఞత బలిపూజలు అర్పిస్తున్నట్లు వెల్లడించారు. ఫాదర్స్ దుగ్గంపూడి బాలశౌరీ, జాన్ ప్రకాష్, కె.జయరాజు, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

విమానాశ్రయంలో కట్టుదిట్టమైన భద్రత



వాహనాలను తనిఖీ చేస్తున్న సీఐఎస్ఎఫ్ సిబ్బంది

గోపాలపట్నం: దేశంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా విశాఖ విమానాశ్రయంలో భద్రతను పటిష్టం చేశారు. శనివారం విమానాశ్రయ ప్రాంగణంలోకి వచ్చిన ప్రతి వాహనాన్ని సీఐఎస్ఎఫ్ సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అనుమానిత వ్యక్తుల కదలికలను పసిగట్టేందుకు పలు ప్రాంతాల్లో నిఘా ఉంచి పహారా కాశారు. టెర్మినల్ భవనంలో కూడా విమాన ప్రయాణికులను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ప్రయాణికుల బ్యాగులతో పాటు దుస్తులను స్కానింగ్ చేశారు. ఈ తనిఖీల నేపథ్యంలో ప్రయాణికులు కనీసం మూడు గంటల ముందుగానే విమానాశ్రయానికి చేరుకుంటున్నారు. హై అలర్ట్ కారణంగా విమానాశ్రయం లోపలికి సందర్శకులకు అనుమతి ఇవ్వడం లేదు. సందర్శకుల టిక్కెట్ల అమ్మకాలను కూడా నిలిపివేశారు.

బార్ అసోసియేషన్ ఓట్ల లెక్కింపు పూర్తి

విశాఖ లీగల్: రాష్ట్ర బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు విశాఖ న్యాయవాదుల సంఘం జూనియర్ సభ్యుల ఎన్నికల ఓట్ల లెక్కింపు పూర్తయింది. ఈ మేరకు ప్రత్యేక పరిశీలకులు ఎస్.ఎస్.వాసు, వైద్యుల రవీంద్ర ప్రసాద్, ఎస్.కాశీదాసు రెడ్డి గెలుపొందిన అభ్యర్థుల జాబితాను శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. నూతనంగా ఎన్నికైన వారిలో టి.అనూష, టి.సింధూర, ఫరీద్ షేక్, ఎం.ఝాన్సీరాణి బాయి, టి.రమాదేవి, మొల్లేటి వెంకటరమణ ఉన్నారు.

విశాఖలో మాయా లోకం

- మధురవాడలో రెండు ఐకానిక్ ప్రాజెక్టులకు వీఎంఆర్‌డీఏ ప్రణాళికలు
- రూ.460 కోట్లతో ఈస్ట్‌కోస్ట్ హేబిటేట్ సెంటర్
- 2.82 ఎకరాల్లో వర్చువల్ రియాల్టీ ఎరీనా, త్రీ స్టార్ హోటల్
- పీపీపీ విధానంలో చేపట్టేందుకు కసరత్తు
- ఆసక్తి వ్యక్తీకరణ కోరుతూ దరఖాస్తుల ఆహ్వానం





విశాఖ సిటీ: ఊహకందని అద్భుత ప్రపంచం కళ్ల ముందు సాక్షాత్కరించనుంది. కనివినీ ఎరుగని మాయాలోకం అందరినీ మంత్రముగ్ధులను చేయనుంది. రాష్ట్రంలోనే ఎక్కడా లేనటువంటి మిథ్యా ప్రపంచం విశాఖ వాసులకు సరికొత్త అనుభూతిని పంచనుంది. ఇందుకోసం విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ(వీఎంఆర్‌డీఏ) ప్రణాళికలు సిద్ధం చేసింది. మధురవాడ ప్రాంతంలో రెండు ఐకానిక్ ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది. వర్చువల్ వరల్డ్ ఎక్స్‌పీరియన్స్‌ను అందించడానికి 'వైజాగ్ ఎక్స్‌పీరియన్స్ అండ్ వర్చువల్ రియాలిటీ ఎరీనా అండ్ త్రీ స్టార్ హోటల్'తో పాటు ప్రపంచ స్థాయి సౌకర్యాలతో ఈస్ట్ కోస్ట్ హేబిటేట్ సెంటర్ ఏర్పాటుకు కసరత్తు చేస్తోంది. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్‌షిప్(పీపీపీ) విధానంలో చేపట్టే ఈ ప్రాజెక్టులకు సంబంధించి ఆసక్తి వ్యక్తీకరణకు దరఖాస్తులు ఆహ్వానించింది.

2.82 ఎకరాల్లో వర్చువల్ ఎరీనా

విశాఖ వాసులకే కాకుండా ప్రపంచ పర్యాటకులను ఆకట్టుకునే విధంగా విశాఖలో వర్చువల్ రియాలిటీ అనుభవాన్ని అందించేందుకు వీఎంఆర్‌డీఏ అధికారులు సరికొత్త ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. ఇప్పటి వరకు పార్కులు, మ్యూజియాలు, కన్వెన్షన్ సెంటర్లపైనే దృష్టి పెట్టినవారు.. ఇప్పుడు భవిష్యత్తు తరాలకు ఆసక్తికరమైన, ఆకట్టుకునేలా వైజాగ్ ఎక్స్‌పీరియన్స్ అండ్ వర్చువల్ రియాల్టీ ఎరీనా అండ్ 3 స్టార్ హోటల్ నిర్మాణానికి సిద్ధమవుతున్నారు. ఎండాడ లా కాలేజ్ మార్గంలో 2.82 ఎకరాల్లో ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేయనున్నారు. గేమింగ్, వర్చువల్ రియాలిటీ, ఆగ్మెంటెడ్ రియాలిటీ వంటి సాంకేతికత అంశాలతో తీర్చిదిద్దనున్నారు. ఇందులో వర్చువల్ రియాలిటీ అనుభవాన్ని పొందేలా 360 డిగ్రీల థియేటర్, మిక్స్‌డ్ రియాల్టీ ఎస్కేప్ రూమ్, చారిత్రక యుగాల అనుభవంలోకి తీసుకెళ్లేలా వర్చువల్ టైమ్ ట్రావెల్, వీఆర్ గేమింగ్ జోన్, 350 చదరపు మీటర్ల భారీ అక్వేరియం, 20 మల్టీక్యూజన్ రెస్టారెంట్ అవుట్‌లెట్లు, 10 శాతం కమర్షియల్ అవుట్‌లెట్లతో పాటు 100 రూమ్‌లు, 1000 మంది పట్టేలా ఫంక్షన్ హాల్‌తో త్రీ స్టార్ హోటల్‌ను నిర్మించనున్నారు.

రూ.470 కోట్లతో హేబిటేట్ సెంటర్

ఆధునిక వాతావరణంలో సంపన్న వర్గాల అభిరుచులకు తగ్గట్టుగా 'ఈస్ట్ కోస్ట్ హేబిటేట్ సెంటర్'ను నిర్మించాలని వీఎంఆర్‌డీఏ అధికారులు నిర్ణయించారు. ఐటీ సంస్థలకు సమీపంలో ఎండాడ లా కాలేజీ నుంచి రుషికొండ రోడ్డులో 8.82 ఎకరాల స్థలాన్ని గుర్తించారు. పీపీపీ విధానంలో రూ.470 కోట్లతో ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో ఐటీ స్పేస్, బిజినెస్ సెంటర్, రిటైల్ స్పేస్, ఆడిటోరియం, సెమినార్ హాల్, పార్టీ ఈవెంట్స్ లాన్‌లతో పాటు ట్రేడ్ ఫెయిర్లు, **ఆర్ట్, కల్చర్ షో, ఎగ్జిబిషన్లకు అనువుగా సౌకర్యాలు కల్పించనున్నారు. అలాగే క్లబ్ హౌస్, అంత**ర్జాతీయ రుచులతో వంటలు అందించే రెస్టారెంట్లు ఏర్పాటు చేస్తారు. అలాగే ఇండోర్ యాంఫీ థియేటర్, 400 మంది పట్టేలా కేఫటేరియా, 600 మంది సౌకర్యంగా కూర్చునే ఫైన్ డైన్ రెస్టారెంట్లు ఉండనున్నాయి. 60 రూములు కలిగిన హోటల్, 250 **మందికి సరిపడా ఈవెంట్ లాన్, సూపర్ మార్కెట్, మెడికల్, స్పోర్ట్స్ సెంటర్లు కూడా రానున్నాయి. ఇప్పటికే ఈ ప్రాజెక్టులకు సంబంధించి ఆర్ఎఫ్‌పీలు ఆహ్వానించారు. ఈ నెల 20వ తేదీలోగా ఆసక్తి ఉన్న సంస్థలు దరఖాస్తుకు** అవకాశం కల్పించారు. దరఖాస్తు చేసుకున్న సంస్థల అర్హతలు, అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని తుది నిర్ణయం తీసుకోనున్నారు. వీలైనంత వేగంగా ఈ ప్రాజెక్టులను పట్టాలెక్కించాలని అధికారులు భావిస్తున్నారు.



360 డిగ్రీల థియేటర్

ఆర్థిక, పర్యాటకానికి అనుగుణంగా..



పర్యాటకాభివృద్ధి కోసమే కాకుండా ఆర్థిక పరిపుష్టికి అనుగుణంగా రెండు కొత్త ప్రాజెక్టులకు రూపకల్పన చేస్తున్నాం. ఐటీ సంస్థలకు సమీపంలో ప్రపంచ స్థాయి సౌకర్యాలతో వర్చువల్ రియాలిటీ ఎరీనాతో పాటు అర్బన్ హేబిటేట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని భావిస్తున్నాం. ఇందుకోసం ఆర్ఎఫ్‌పీలు ఆహ్వానించాం. ఇవి ఏర్పాటైతే ప్రపంచ పర్యాటకులకు మంచి అనుభూతిని పంచడంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాల నిర్వహణకు వేదికలుగా నిలుస్తాయి.

-కె.ఎస్.విశ్వనాథన్, మెట్రోపాలిటన్ కమిషనర్

సింహాచలం దేవస్థానం ఇన్‌చార్జి ఈవోగా సుజాత



సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం ఇన్‌చార్జి ఈవోగా దేవదాయశాఖ విశాఖ డిప్యూటీ కమిషనర్ ఎస్.సుజాత నియమితులయ్యారు. ఈ మేరకు ఆమెకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వ సెక్రటరీ వి.వినయ్‌చంద్ శనివారం ఉత్తర్వులు జారీచేశారు. కాగా ఇప్పటివరకు ఇన్‌చార్జి ఈవోగా పనిచేసిన కె.సుబ్బారావును ప్రభుత్వం సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. ఇదిలావుండగా దేవస్థానం పర్మినెంట్ ఈవోగా ఉన్న వి.త్రినాథరావు వ్యక్తిగత కారణాల వల్ల అమెరికా వెళ్లేందుకు ఈ ఏడాది మార్చి 1 నుంచి మే 30 వరకు సెలవు పెట్టారు. దీంతో రెవెన్యూ నుంచి డిప్యుటేషన్‌పై దేవదాయశాఖ రాజమహేంద్రవరం జోన్–1 ఆర్‌జేసీగా పనిచేస్తున్న కె.సుబ్బారావుకు 92 రోజులపాటు ఇన్‌చార్జి ఈవోగా పూర్తి బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. దీంతో ఆయన మార్చి ఒకటో తేదీన ఇన్‌చార్జి ఈవోగా బాధ్యతలు స్వీకరించగా.. ఈనెలాఖరుకు పదవీకాలం పూర్తవుతుంది. గత నెల 30న చందనోత్సవం రోజు గోడ కూలి ఏడుగురు మృతి చెందిన ఘటనలో ఆయన సస్పెండ్ అయ్యారు. ఈ నెలాఖరుతో దేవస్థానం పర్మినెంట్ ఈవో వి.త్రినాథరావు 92 రోజుల సెలవు కూడా పూర్తవుతుంది. ఆయన తిరిగి ఈవోగా బాధ్యతలు స్వీకరిస్తారా? లేదా అన్న చర్చ దేవస్థానంలో నడుస్తోంది.

రేపు డీఈవో కార్యాలయం ఎదుట ధర్నా

విశాఖ విద్య: ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, పాఠశాలల పునర్వ్యవస్థీకరణ వంటి అంశాలకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12న డీఈవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి నాగేశ్వరరావు, టి.ఆర్.అంబేడ్కర్ తెలిపారు. ఈ మేరకు ధర్నా నోటీసును శనివారం డీఈవో ఎస్.ప్రేమకుమార్‌కు అందజేశారు. ఈ నెల 12న నిర్వహించే జిల్లా స్థాయి ధర్నాలో సమస్యలు పరిష్కారం కాకపోతే, 15న రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామన్నారు. ఈ ధర్నాకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

ప్రేమ సమాజానికి పెళ్లి కళ



పెండ్లి కుమార్తెకు బంగారు తాళిబొట్టు, పట్టు వస్త్రాలు, వెండి మెట్టెలు అందజేస్తున్న సీపీ బాగ్చీ



పెండ్లి కుమార్తెను చేస్తున్న ప్రేమసమాజం ప్రతినిధులు

డాబాగార్డెన్స్: ప్రేమ సమాజానికి పెళ్లి కళ వచ్చేసింది. విద్యుత్ వెలుగులు.. పచ్చని తోరణాలతో కళకళలాడుతోంది. ప్రేమ సమాజంలో ఆశ్రయం పొందుతున్న అంధురాలు శివజ్యోతికి అనంతపురం జిల్లా బుక్కపట్నం మండలం సిద్ధరాంపురానికి చెందిన రాఘవేంద్రతో ఆదివారం పెళ్లి జరగనుంది. అతడు కోయంబత్తూర్‌లో పీఎఫ్ కార్యాలయంలో ఉద్యోగం చేస్తున్నాడు. పెళ్లి తంతులో భాగంగా శనివారం పెండ్లి రాట వేసి శివజ్యోతిని పెండ్లి కుమార్తెను చేశారు. ఆదివారం రాత్రి 7.05 గంటలకు వీరిద్దరికి వివాహం జరగనుంది. అందుకు ప్రేమ సమాజం కమిటీ అన్నీ తానై వ్యవహరిస్తోంది. పెండ్లి కుమార్తె శివజ్యోతికి బంగారు తాళిబొట్టు, పట్టు వస్త్రాలు, వెండి మెట్టెలు, పసుపు, కుంకుమ, స్వీట్స్‌తో పాటు మరికొన్ని చీరలు, పెండ్లి కుమారుడు రాఘవేంద్రకు పట్టు వస్త్రాలను నగర సీపీ శంఖబ్రాత బాగ్చి చేతుల మీదుగా కార్పొరేటర్ కందుల నాగరాజు, నళినిదేవి దంపతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రేమ సమాజం అధ్యక్షుడు బుద్ధ శివాజీ, కార్యదర్శి హరి మోహనరావు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ప్రేమసమాజం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఎండల్లో హాయ్ హాయ్



హెల్మెట్లు తీసుకున్న సిబ్బందితో సీపీ శంఖబ్రత బాగ్చి తదితరులు



ట్రాఫిక్ కానిస్టేబుల్‌కి ఏసీ హెల్మెట్ ధరింపజేస్తున్న సీపీ డాక్టర్ శంఖబ్రత బాగ్చి

- ట్రాఫిక్ పోలీసులకు ఏసీ హెల్మెట్ల పంపిణీ
- మండుటెండల నుంచి ట్రాఫిక్ సిబ్బందికి ఉపశమనం
- సీపీ శంఖబ్రత బాగ్చి వెల్లడి

అల్లిపురం: ఎండల్లో హాయ్.. హాయ్ అంటూ నగర ట్రాఫిక్ పోలీసులు ఇక నుంచి విధులు నిర్వహించనున్నారు. మొన్న కూలింగ్ జాకెట్లు, నేడు ఏసీ హెల్మెట్లతో నగర రోడ్లపై ట్రాఫిక్ కానిస్టేబుళ్లు దర్శనమివ్వనున్నారు. మండుటెండల్లో ట్రాఫిక్ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి కొంత ఉపశమనం కలిగే విధంగా నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి చర్యలు తీసుకున్నారు. ట్రాఫిక్ సిబ్బంది కోసం ఏసీ హెల్మెట్లను నోయిడాలోని కరమ్ సేఫ్టీ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి దాతల సహాయంతో కొనుగోలు చేశారు. శనివారం పోలీస్ కమిషనరేట్ సమావేశ మందిరంలో రూ.6 లక్షలు విలువ గల 30 ఏసీ హెల్మెట్లను ట్రాఫిక్ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండుటెండల్లో ట్రాఫిక్ విధులు నిర్వహించే సిబ్బంది వీటిని తలకు పెట్టుకుంటే శరీర ఉష్ణోగ్రత 8 డిగ్రీల నుంచి 10 డిగ్రీల వరకు తగ్గుతుందన్నారు. హెల్మెట్ బరువు 740 గ్రాములు ఉంటుందన్నారు. 4 గంటల పాటు చార్జింగ్ చేస్తే 8 గంటల పాటు పనిచేస్తుందన్నారు. బ్యాటరీ 10 సంవత్సరాలు వారంటీ ఉందన్నారు. అలాగే ఇప్పటి వరకు 220 కూల్ జాకెట్లను ట్రాఫిక్ సిబ్బందికి అందజేశామన్నారు. కోరమాండల్ సిమెంట్స్, వైశ్యరాజ్ జ్యుయలర్స్, లడ్డు గోపాల్, మీరా కలెక్షన్స్ సహకారంతో మరో 40 కూల్ జాకెట్లను గుర్గావ్ నుంచి రప్పించి ట్రాఫిక్ సిబ్బందికి అందజేస్తామన్నారు.

రిజర్వాయర్ల నిర్వహణ అస్తవ్యస్తం

- కూటమి ప్రభుత్వం వచ్చాక మరింత దిగజారిన పరిస్థితి
- తుప్పు పడుతున్న గేట్లు, విద్యుత్ బిల్లులకూ నిధుల కటకట
- జీవీఎంసీ నుంచి నీటిపారుదల శాఖకు పేరుకుపోయిన బకాయిలు
- ప్రభుత్వం స్పందించకుంటే భవిష్యత్తులో తీవ్ర నీటి ఎద్దడి

రిజర్వాయర్ల వారీగా బకాయిల వివరాలు(రూ.కోట్లలో)

రిజర్వాయర్	పాత బకాయిలు	2024లో చెల్లింపులు	మొత్తం బకాయిలు
రైవాడ	151.3961	0.8000	156
మేహాద్రి గెడ్డ	48.3267	0.2000	49.7327
గంభీరం	4.2312	--	4.3632
తాటిపూడి	0.8200	0.2000	0.74
మొత్తం			210.8359



మహారాణిపేట: విశాఖపట్నం, అనకాపల్లి ప్రజల తాగునీటి అవసరాలను తీరుస్తున్న కీలక జలాశయాల నిర్వహణ పూర్తిగా గాడి తప్పింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రిజర్వాయర్లపై దృష్టి సారించకపోవడంతో పరిస్థితి మరింత దిగజారింది. ఉమ్మడి జిల్లాలోని మేహాద్రి గెడ్డ, రైవాడ, గంభీరం, తాటిపూడి వంటి నాలుగు కీలక రిజర్వాయర్లలో గేట్లు తుప్పుపట్టి పాడైపోయాయి. మేహాద్రి గెడ్డ రిజర్వాయర్‌లోని ఆరు గేట్లలో రెండు పూర్తిగా పని చేయడం లేదు. ప్రభుత్వం కనీసం విద్యుత్ బిల్లుల చెల్లింపులకు కూడా నిధులు విడుదల చేయకపోవడం పరిస్థితిని మరింత తీవ్రతరం చేస్తోంది. దీనికి తోడు ఈ జలాశయాల నుంచి నీటిని వినియోగించుకుంటున్న జీవీఎంసీ.. నీటి పారుదల శాఖకు రూ.210 కోట్ల మేర బకాయి పడింది. ఈ బకాయిల వసూలు కోసం నీటిపారుదల శాఖ పర్యవేక్షక ఇంజినీర్ కేవీఎస్ స్వర్ణకుమార్ పలుమార్లు జీవీఎంసీకి నోటీసులు జారీ చేశారు. తాజాగా నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కూడా పట్టణ పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శికి లేఖ రాసినట్లు సమాచారం. అయితే ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాబట్టుకోవాలని, తమ వద్ద నిధులు లేవని జీవీఎంసీ అధికారులు నీటిపారుదల శాఖకు ప్రత్యుత్తరం ఇచ్చినట్లు తెలుస్తోంది.

రూ.210 కోట్ల మేర బకాయిలు

విశాఖ నగర ప్రజల దాహార్తిని తీర్చడంలో రైవాడ, మేహాద్రి గెడ్డ, గంభీరం, తాటిపూడి జలాశయాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ముఖ్యంగా రైవాడ రిజర్వాయర్ ద్వారా తాగునీటితో పాటు ఆయకట్టు రైతులకూ నీరు అందుతోంది. 114.00 మీటర్ల నీటి నిల్వ సామర్థ్యం కలిగిన ఈ రిజర్వాయర్ నుంచి జీవీఎంసీకి రోజుకు 50 క్యూసెక్కుల నీరు అందిస్తున్నారు. ఇలా 1985 నుంచి ఏటా 1.6 టీఎంసీల నీటిని సరఫరా చేస్తున్నారు. ఇందుకు గాను ఏటా రూ.5.42 కోట్లు చెల్లించాల్సి ఉండగా.. జీవీఎంసీ అరకొరగా మాత్రమే చెల్లింపులు చేస్తోంది. 1997 మే నుంచి బకాయిలు పేరుకుపోయి, మొత్తం రూ.156 కోట్లకు చేరినట్లు నీటిపారుదల శాఖ అధికారులు జీవీఎంసీకి నోటీసులు జారీ చేశారు. ఈ రిజర్వాయర్ పరిధిలో 12 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తుండగా.. వారి జీతాలు, విద్యుత్ చార్జీలు, నిర్వహణ, జనరేటర్ ఖర్చులను కూడా నీటి పారుదల శాఖే భరిస్తోంది.

మేహాద్రి గెడ్డ రిజర్వాయర్

నగర పరిధిలోని ఈ జలాశయాన్ని పూర్తిగా జీవీఎంసీ తాగునీటి అవసరాలకే వినియోగిస్తున్నారు. 169 అడుగుల నీటి సామర్థ్యం కలిగిన ఈ రిజర్వాయర్‌లోని ఆరు గేట్లు మరమ్మతులకు గురి కాగా.. రెండు గేట్లు పూర్తిగా పని చేయడం లేదు. ఏటా రూ.1.60 కోట్లు నీటిపారుదల శాఖకు చెల్లించాల్సి ఉంది.

గంభీరం రిజర్వాయర్

125 అడుగుల నీటి నిల్వ సామర్థ్యంతో ఈ జలాశయం కూడా జీవీఎంసీ తాగునీటి అవసరాలకు ఉపయోగపడుతోంది. జీవీఎంసీ రూ.4.3632 కోట్లను నీటి పారుదల శాఖకు చెల్లించాల్సి ఉంది.

తాటిపూడి రిజర్వాయర్

297 అడుగుల సామర్థ్యంతో ఈ ప్రాజెక్టు విజయనగరం, విశాఖ జిల్లాల ప్రజల తాగునీటి అవసరాలను తీరుస్తోంది. నీటి పారుదల శాఖకు రూ.74 లక్షలు బకాయిలున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే స్పందించి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. లేని పక్షంలో భవిష్యత్తులో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి



ర్యాలీగా వస్తున్న సీపీఐ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు

- అమరావతి తప్ప వారికి మరొకటి కనిపించడం లేదు
- సీపీఐ సహాయ కార్యదర్శుల విమర్శ

కంచరపాలెం: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మతాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటోందని సీపీఐ రాష్ట్ర సమితి సహాయ కార్యదర్శులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, జె.వి.సత్యనారాయణమూర్తి ఆరోపించారు. రాష్ట్రంలో భారీ మెజార్టీతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంపై రోజురోజుకూ ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందన్నారు. సీపీఐ విశాఖ జిల్లా మహాసభల సందర్భంగా కంచరపాలెం మెట్టు నేతాజీ కూడలి నుంచి పాత ఐటీఐ జంక్షన్ వరకు శనివారం పెద్ద ఎత్తున ప్రజా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో వారు మాట్లాడారు. కేంద్రంలో మూడోసారి అధికారంలో వచ్చిన బీజేపీ ప్రభుత్వం 2014లో ఇచ్చిన హామీలనే ఇంకా అమలు చేయలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాల పేరుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఎప్పుడని ప్రశ్నించారు. పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఎప్పుడిస్తారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను రైతాంగ పోరాటం స్ఫూర్తితో తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వానికి అమరావతి తప్ప మరొకటి కనిపించడం లేదని విమర్శించారు. గన్నవరంలో అంతర్జాతీయ విమానాశ్రయం ఉండగా.. అమరావతిలో మరో విమానాశ్రయం అవసరమేముందని ప్రశ్నించారు. నెల రోజుల కిందట రిజిస్టర్ అయిన సంస్థకు విశాఖలో 99పైసలకు భూములు కేటాయించడం దారుణమన్నారు. విశాఖలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి మాత్రం ప్రభుత్వానికి భూములు కనిపించడం లేదని మండిపడ్డారు. జిల్లా నాయకులు ఎం.పైడిరాజు, మానం ఆంజనేయులు, ఎ.జె.స్టాలిన్, సిహెచ్ రాఘవేంద్రరావు, డి.ఆదినారాయణ, పి.చంద్రశేఖర్, ఎం.మన్మధరావు, జి.రాంబాబు, కె.సత్యాంజనేయ, కె.సత్యనారాయణ, రెహమాన్, శ్రీనివాసరావు, క్షేత్రపాల్, నాయుడు, నాగభూషణం పాల్గొన్నారు.



'ముద్దపప్పు మిత్రమై వర్థిల్లే ఆవకాయ
వేసవిలో పుట్టి చవులూరించే ఆవకాయ'

వేసవి వచ్చిందంటే చాలు వంటగదిలో హడావుడి మొదలయ్యేది.. ఆ ఏడాది ఆవకాయ పెట్టే కార్యక్రమం గురించి చర్చోపచర్చలు జరిగేవి.. మంచి మామిడి కాయలు తెచ్చుకోవాలి.. కరెక్ట్ సైజులో ముక్కలు కొట్టించాలి.. సరైన మోతాదులో సంబారాలన్నీ కలుపుకోవాలి.. శుచిగా శుభ్రంగా చేసుకోవాలి. ఎందుకంటే ఏడాదంతా నిల్వ ఉండాలి కదా.. ఆవకాయ పెట్టే విధానం గురించి కొత్త కోడలికి పాఠాలు.. సరిగ్గా నేర్చుకోవడం లేదని కూతురికి అక్షింతలు.. ఇంటి పెద్ద హడావుడే హడావుడి.. ఇదంతా గతం. ఇప్పుడు ఆవకాయ పెట్టే ఓపిక, తీరిక ఎవరికుంది? ఆవకాయ పెట్టడం ఎందరికి వచ్చు? పెరిగిన ధరలతో అది భారంగా మారిన వేళ అంత శ్రమ ఎవరు తీసుకుంటారు?

నోరూరగాయ..

SUNDAY SPECIAL

- ఆంధ్రులకు ఆవకాయతో అనుబంధం
- వేసవి కాలంలో ఇంటింటా సందడే సందడి
- కానీ అదంతా ఒకప్పటి మాట
- మారిన అభిరుచులతో తగ్గిన ఆదరణ
- పెరిగిన ధరలతో తయారీ భారమే..

నక్కపల్లి: ఊరగాయ ఒక్కటి చాలు.. ముద్దపప్పులో కలుపుకొని తినొచ్చు.. నెయ్యి వేసుకొని అన్నంలో కలుపుకొని ఆరగించవచ్చు.. పెరుగన్నంతో నంజుకుంటూ.. ఆహా ఏమి రుచి అని రాగాలు తీయవచ్చు. ఎక్కువ వంటలు చేయడానికి అవకాశం లేకపోతే ఆ పూట గడిపేయడానికి ఊరగాయ ఒక్కటి చాలు.. కానీ ఏం లాభం.. ఈ తరం రుచులే మారిపోయాయి. వారు కొత్త కొత్త వంటకాలు కోరుతారు. బీపీ పెరుగుతుందని తినే వారిని కూడా తిననివ్వరు. ఇదీ నేటి పరిస్థితి. అయితే ఆవకాయ పెట్టడం అంత ఆషామాషీకాదు. తగ్గిన మామిడి దిగుబడి, పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో ఆవకాయ వాసనలు అక్కడక్కడ మాత్రమే ముక్కుపుటాలను సోకుతున్నాయి.

ధరల దరువు

కొన్ని దశాబ్దాలుగా ఆవకాయ పచ్చడితో ఆంధ్రులకు మంచి అనుబంధం ఉంది. ప్రతి ఇంటా కచ్చితంగా తయారు చేసేవారు. కానీ సరకుల ధరలు ఆకాశాన్నంటడంతో రానురాను ఆవకాయ పెట్టేవారు తగ్గిపోతున్నారు. 40 మామిడి కాయలనుపయోగించి ఆవకాయ పెట్టాలంటే సుమారు రూ.5 వేల వరకు ఖర్చవుతోంది. ప్రస్తుతం మామిడి కాయల దిగుబడి అంతంత మాత్రంగానే ఉంది. మార్కెట్లో మామిడి కాయలు ఒక్కొక్కటి రూ.20లకు కొనుగోలు చేసి ఆవకాయ పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి.

నాణ్యమైన మామిడి కాయలేవీ?

వర్షాభావ పరిస్థితుల కారణంగా దిగుబడి బాగా తగ్గిపోయింది. దీనికితోడు తెగుళ్ల కూడా బాగా సోకడంతో నాణ్యమైన మామిడి కాయలు దొరకడం కష్టంగా ఉంటోందని గృహిణులు, పచ్చడి తయారీదార్లు వాపోతున్నారు. ఆవకాయ కోసం ఎక్కువగా కోలంగోవా, కొత్తపల్లి కొబ్బరి, సువర్ణరేఖ, కలెక్టర్ తదితర రకాల మామిడి కాయలను వినియోగిస్తుంటారు. ఈ ఏడాది కలెక్టర్ మినహా మిగతా రకాల మామిడి కాయల దిగుబడి తగ్గిపోయింది. ఏడాదిపాటు నిల్వ ఉండే ఆవకాయకోసం ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటారు. సరైన సమయంలో లేతపరువుతో ఉన్న కాయలనే ఆవకాయ కోసం వినియోగిస్తుంటారు. కొత్తపల్లి కొబ్బరి కాయ రకంతోనే ఆవకాయ పెట్టడానికే ప్రాధాన్యం ఇస్తారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, నాణ్యమైన మామిడికాయల కొరత తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని చాలామంది సొంతంగా ఆవకాయ పెట్టుకునే బదులు సీజనల్ వ్యాపారుల వద్ద సూపర్‌మార్కెట్లో లభించే ఆవకాయ డబ్బాలను కొనుగోలు చేసుకునేందుకు సిద్ధపడుతున్నారు. ఇన్ని వ్యయప్రయాసలు పడి నిల్వ ఉండే పచ్చళ్ల పెట్టే బదులు మార్కెట్లో రెడీమేడ్‌గా దొరికే పచ్చళ్ల కొనుగోలు చేయడానికే కొంతమంది మొగ్గు చూపుతున్నారు. అయితే ఇంట్లో తయారు చేసిన ఆవకాయకు మరేదీ సాటి రాదన్న ఉద్దేశంతో ఖర్చుకు వెనుకాడకుండా ఇళ్లల్లోనే తయారు చేసేవారూ ఉన్నారు.



ఆవకాయ చాలా కాస్ట్లీ గురూ..

40 మామిడి కాయలతో ఆవకాయ పెడితే ఖర్చు ఇలా అవుతోంది.

మామిడి కాయల ధర రూ.800లు, పొట్టు తీసిన ఆవపొడి 2 కిలోలు రూ.560లు, కారం 2 కిలోలు రూ.1450లు, 2 కిలోల దంపిన ఉప్పు రూ.100లు, వెల్లుల్లి కిలో రూ.200లు, గానుగ నూనె 4 కిలోలు రూ.1600లు, కాయలు ముక్కలుగా కోయించడానికి రూ.240లు.. ఇలా 40 కాయల ఆవకాయకు సుమారు రూ.5 వేలు ఖర్చవుతోంది. ఒక కాయకు ఖర్చు రూ.124లు అవుతోంది. ఒక మామిడి కాయను 12 ముక్కలుగా కట్ చేస్తారు. ఈ లెక్కన ఒక ఆవకాయ ముక్క ఖరీదు రూ.10లు పడుతోంది.



జాగ్రత్తలు తీసుకుంటేనే ఎక్కువ కాలం నిల్వ

నిల్వ ఉండే ఊరగాయలు సొంతంగా పెట్టుకుంటేనే మంచిది. ఆవకాయ పెట్టినప్పుడు అన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఏడాదిపాటు నిల్వ ఉంటాయి. నాణ్యమైన మామిడికాయలు తెచ్చుకోవాలి. నెంబర్ వన్ సరకులు ఉపయోగించాలి. గానుగ నూనె వాడటం మంచిది. మాగాయి, తొక్కుడు పచ్చడి వంటి వాటికి ఉప్పులో ఊరబెట్టి అప్పటికప్పుడు ఉప్పు కారం నూనె వంటివి కలుపుకుని వాడుకోవచ్చు. ఆవకాయ అలా కాదు కదా అన్ని ఒకేసారి కలుపుతాం కాబట్టి జాగ్రత్తలు తీసుకోవాలి. 50 మామిడి కాయలతో ఊరగాయ పెట్టాలంటే రూ.6 వేలకు పైగానే ఖర్చవుతోంది. తప్పని పరిస్థితుల్లో ఖర్చయినా ఇళ్లల్లో వాడకం కోసం పెట్టక తప్పడం లేదు. తయారు చేసిన ఆవకాయను పింగాణీ జాడీల్లో పెడితే పాడవకుండా ఎక్కువ కాలం నిల్వ ఉండే అవకాశం ఉంది. ప్లాస్టిక్ డబ్బాల్లో ఉంచకూడదు.

– విశ్వమోహిని, గృహిణి, ఉద్దండపురం

అతను.. మాజీ సైనికుడు

- అనుమానాస్పద వ్యక్తిని గుర్తించిన పోలీసులు
- మానసిక సమస్యతో బాధపడుతున్నట్లుగా నిర్ధారణ

విశాఖ సిటీ/మధురవాడ: సోషల్ మీడియాలో వైరల్ అయిన అనుమానాస్పద వ్యక్తిని పోలీసులు గుర్తించి పట్టుకున్నారు. విచారించగా అతడు ఆర్మీలో ఉద్యోగ విరమణ పొందిన వ్యక్తిగా గుర్తించారు. ప్రస్తుతం అతడు మానసిక సమస్యతో బాధపడుతున్నట్లు నిర్ధారణకు వచ్చారు. దీంతో 24 గంటల టెన్షన్‌కు తెరపడింది. వివరాల్లోకి వెళితే.. శుక్రవారం సాయంత్రం పెద్ద గడ్డంతో సూట్ ధరించిన సుమారు 40 ఏళ్ల వ్యక్తి సిరిపురంలోని పలు ప్రాంతాల్లో ఫొటోలు తీశాడు. అతడు అనుమానాస్పదంగా తిరుగుతూ ఫొటోలు తీస్తుండడాన్ని అక్కడున్న స్థానికులు వీడియోలు, ఫొటోలు తీసి సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేశారు. పాకిస్తాన్‌తో యుద్ధ నేపథ్యంలో ఆ వీడియో, ఫొటోలు వైరల్ అయ్యాయి. అనుమానాస్పదంగా తిరుగుతూ ఫొటోలు తీస్తుండడంతో ప్రమాదకరమైన వ్యక్తిగా భావించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీనిపై సీపీ శంఖబ్రత బాగ్చి అతన్ని పట్టుకోవాలని ఆదేశించారు. ఆ వ్యక్తి కోసం నగరంలో అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో గాలింపు చేపట్టారు. వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఆ వ్యక్తి కార్‌షెడ్ జంక్షన్ వద్ద బస్సులో వెళ్తున్నట్లు పీఎం పాలెం సీఐ బాలకృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది గుర్తించారు. అతన్ని స్టేషన్‌కు తీసుకువెళ్లి విచారణ చేయగా విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం పక్కి గ్రామానికి చెందిన పెంకి ప్రవీణ్‌కుమార్‌గా తెలుసుకున్నారు. అతడు 2023లో ఆర్మీ నుంచి రిటైర్ అయ్యాడు. అతని తల్లిదండ్రులు, అన్నదమ్ములతో ఫోన్‌లో మాట్లాడారు. ఆ వ్యక్తి ఆర్మీ నుంచి రిటైర్ అయిన తరువాత కొంత కాలంగా మానసిక, ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు నిర్ధారణకు వచ్చారు. పూర్తి స్థాయిలో విచారణ అనంతరం అతడిపై ఎటువంటి నేరపూరితమైన, చెడు నడత ఉన్నట్లు ఆధారాలు లేకపోవడంతో అతని బంధువులకు ఇచ్చి పంపించారు.



అనుమానాస్పద వ్యక్తిని విచారిస్తున్న పోలీసులు

పెళ్లిలో ప్రతీకారం!

తాళ్లతో బంధించి ఒకరిని హింసించిన బంధువులు



తాతారావు కాళ్లు, చేతులకు కట్టిన తాళ్లను విప్పిస్తున్న కానిస్టేబుల్

తగరపువలస: భీమిలి మండలం చిప్పాడ పంచాయతీ ఆశిపాలెంలో నల్ల తాతారావు అనే వ్యక్తిని కొందరు వ్యక్తులు తాళ్లతో బంధించి హింసించారు. శుక్రవారం రాత్రి జరిగిన ఈ ఘటనపై బాధితుడి అన్న ఫిర్యాదు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని.. తాతారావును ఆసుపత్రికి తరలించారు. వివరాలివి. చిప్పాడ పంచాయతీలోని కంచేరుపాలేనికి చెందిన అబ్బాయికి, ఆశిపాలెం యువతితో శుక్రవారం రాత్రి ఆశిపాలెంలో వివాహం జరిగింది. ఈ వివాహానికి అమనాంకు చెందిన నల్ల తాతారావు.. అతని అన్నయ్య అప్పన్న, తల్లి తవుడమ్మతో కలిసి వచ్చారు. వివాహం అనంతరం అప్పన్న, తల్లి అమనాంకు తిరిగి వెళ్లగా.. తాతారావు అక్కడే మంచంపై నిద్రించాడు. దీనిని గమనించిన పెళ్లి కుమార్తె బంధువులు శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో తాతారావు కాళ్లు, చేతులను తాళ్లతో కట్టేసి బంధించారు. శనివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో తాతారావు అన్నయ్య అప్పన్నకు ఈ విషయం తెలియడంతో తన తమ్ముడిని విడిచిపెట్టమని బంధువులను కోరాడు. అయితే వారు నిరాకరించారు. గతంలో తాతారావుకు కంచేరుపాలెం యువతితో వివాహం జరిగింది. వారి మధ్య వివాదాల కారణంగా ప్రస్తుతం తాతారావు అమనాంలో, అతని భార్య కంచేరుపాలెంలో ఉంటోంది. గతంలో తాతారావు తన మామ అనుకుని వేరే వ్యక్తిని తీవ్రంగా కొట్టాడని, అందుకు ప్రతీకారంగానే తాము అతన్ని బంధించామని పెళ్లి కుమార్తె బంధువులు ఆరోపించారు. తాతారావు అన్నయ్య ఫిర్యాదు మేరకు భీమిలి పోలీసులు శనివారం సాయంత్రం సంఘటనా స్థలానికి చేరుకుని బాధితుడిని విడిపించారు. అనంతరం చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. శుక్రవారం రాత్రి నుంచి శనివారం సాయంత్రం వరకు తన తమ్ముడికి మంచినీళ్లు కూడా ఇవ్వకుండా హింసించిన వారిపై చర్యలు తీసుకోవాలని అప్పన్న డిమాండ్ చేశాడు.

ఎటువంటి సహాయం కావాలన్నా అడగొచ్చు

ట్రాన్స్‌జెండర్లకు సీపీ హామీ

అల్లిపురం: ఆరోగ్యం విషయంలో గానీ, సమస్యలు వచ్చినప్పుడు గానీ తన సహాయం అడగొచ్చని పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ట్రాన్స్‌జెండర్లకు హామీ ఇచ్చారు. పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో ట్రాన్స్‌జెండర్లతో సమావేశం నిర్వహించారు. దీనికి 160 మంది ట్రాన్స్‌జెండర్లు హాజరయ్యారు. నగరంలోని ట్రాన్స్‌జెండర్లపై ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తుండటంతో సీపీ దీనిపై దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో ట్రాన్స్‌జెండర్లు మాట్లాడుతూ ఎవరో కొంత మంది ట్రాన్స్‌జెండర్ల దురుసు ప్రవర్తన వల్ల అందరికీ చెడ్డ పేరు వస్తుందని వాపోయారు. సామాజికంగా ఎదుర్కొంటున్న సమస్యలు, ఆరోగ్య సమస్యలు తెలిపారు. వారి సమస్యలు విన్న సీపీ సామరస్యంగా స్పందించారు. వారు గౌరవంగా జీవించేందుకు ఎటువంటి సహాయం కావాలన్నా చేస్తామని హామీ ఇచ్చారు. ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారికి వైద్యం చేయించేందుకు భరోసా కల్పించారు. సంతోషించిన ట్రాన్స్‌జెండర్లు ఇకపై ట్రాఫిక్ కూడళ్ల వద్ద బలవంతపు వసూళ్లు చేయబోమని హామీ ఇచ్చారు. సరైన ఉపాధి కల్పించినట్లయితే భిక్షాటన, బలవంతపు వసూళ్ల వంటివి మానేసి గౌరవప్రదంగా జీవిస్తామని తెలిపారు.

శ్రీకాకుళం రోడ్-చర్లపల్లి మధ్య ప్రత్యేక రైళ్లు

తాటిచెట్లపాలెం: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా చర్లపల్లి-శ్రీకాకుళం రోడ్-చర్లపల్లి మధ్య ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కె.సందీప్ తెలిపారు.

- చర్లపల్లి–శ్రీకాకుళం రోడ్(07421) స్పెషల్ చర్లపల్లిలో ప్రతి మంగళవారం ఉదయం 6.55 గంటలకు బయల్దేరి అదే రోజు రాత్రి 7.55 గంటలకు దువ్వాడ చేరుకుంటుంది. అక్కడ నుంచి 7.57 గంటలకు బయల్దేరి అదే రోజు రాత్రి 10.45 గంటలకు శ్రీకాకుళం రోడ్ వెళ్తుంది. ఈ స్పెషల్ రైలు ఈ నెల 13, 20, 27, జూన్ 3, 10, 17, 24వ తేదీల్లో నడుస్తుంది. శ్రీకాకుళం రోడ్-చర్లపల్లి (07422) స్పెషల్ శ్రీకాకుళం రోడ్‌లో ప్రతి బుధవారం తెల్లవారు(మంగళవారం మధ్యరాత్రి) 12.30 గంటలకు బయల్దేరి అదే రోజు తెల్లవారు 3.20 గంటలకు దువ్వాడ చేరుకుంటుంది. అక్కడ నుంచి 3.22 గంటలకు బయల్దేరి అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు చర్లపల్లి వెళ్తుంది. ఈ స్పెషల్ ఈ నెల 14, 21, 28, జూన్ 4, 11, 18, 25వ తేదీల్లో నడుస్తుంది.
- చర్లపల్లి–శ్రీకాకుళం రోడ్(07425) స్పెషల్ చర్లపల్లిలో ప్రతి సోమవారం ఉదయం 4.30 గంటలకు బయల్దేరి అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు దువ్వాడ చేరుకుంటుంది. అక్కడ నుంచి 2.32 గంటలకు బయల్దేరి అదే రోజు సాయంత్రం 5.30 గంటలకు శ్రీకాకుళం రోడ్ వెళ్తుంది. ఈ స్పెషల్ రైలు ఈ నెల 12, 19, 26, జూన్ 2, 9, 16, 23వ తేదీల్లో నడుస్తుంది. శ్రీకాకుళం రోడ్-చర్లపల్లి (07422) స్పెషల్ శ్రీకాకుళం రోడ్‌లో ప్రతి సోమవారం రాత్రి 7.30 గంటలకు బయల్దేరి అదేరోజు రాత్రి 10 గంటలకు దువ్వాడ చేరుకుంటుంది. అక్కడి నుంచి 10.02 గంటలకు బయల్దేరి మరుసటి రోజు(మంగళవారం) ఉదయం 9.15 గంటలకు చర్లపల్లి వెళ్తుంది. ఈ స్పెషల్ రైలు ఈ నెల 12, 19, 26 జూన్ 2, 9, 16, 23వ తేదీల్లో నడుస్తుంది.

గీతం ఆసుపత్రికి ఎన్‌ఏబీహెచ్ గుర్తింపు



వివరాలు వెల్లడిస్తున్న జిమ్సర్ వైస్ చాన్సలర్ డా.గీతాంజలి

కొమ్మాది: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న గీతం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్(జిమ్సర్)కు నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ అండ్ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ (ఎన్ఏబీహెచ్) గుర్తింపు లభించింది. ఈ మేరకు ప్రో వైస్ చాన్సలర్ డా.బి.గీతాంజలి శనివారం ఈ వివరాలు వెల్లడించారు. అత్యుత్తమ ప్రమాణాలతో వైద్య సేవలు అందించడం, ఆసుపత్రి నిర్వహణ, సామాన్యులకు సైతం వైద్య సేవలు అందేలా ప్రణాళికలు రూపొందించడం వంటి అంశాలను పరిగణలోకి తీసుకుని ఎన్ఏబీహెచ్ ఈ సర్టిఫికెట్‌ను మంజూరు చేసిందని ఆమె వివరించారు. జిమ్సర్ అక్రిడిటేషన్ కో–ఆర్డినేటర్ డా. కృష్ణకాంత్ బోగవల్లి, ఆసుపత్రి సూపరింటెండెంట్ వి.వి.నరసింహారావు పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ లోకో షెడ్‌లో తనిఖీలు

తాటిచెట్లపాలెం: ఈస్ట్‌కోస్ట్‌రైల్వే జనరల్ మేనేజర్ పరమేశ్వర్ ఫంక్వాల్ శనివారం ఎలక్ట్రికల్ లోకో షెడ్‌లో తనిఖీలు నిర్వహించారు. ఈ షెడ్‌లో గల వివిధ నిర్వహణ పద్ధతులు, యూనిట్లు, సిబ్బంది వసతి, సదుపాయాలను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడి అక్కడి విషయాలు తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో భాగంగా ఎలక్ట్రికల్ లోకో షెడ్‌లో గల ఆక్సిలరీ మోటార్ సెక్షన్, వీల్ షాప్, ట్రాక్షన్ కన్వర్టర్ పవర్ మాడ్యూల్ రిపేర్/టెస్టింగ్ సెక్షన్, ట్రాక్షన్ మోటార్ బేరింగ్ టెస్టింగ్ పద్ధతులు, ట్రాక్షన్ మోటార్ రోటార్ బ్యాలెన్సింగ్ మెషీన్ వంటి విభాగాలలో ఆయన పర్యటించారు. అనంతరం మెకానికల్ సెక్షన్‌లో బోరోస్కోప్ పద్ధతులు, రెయిన్ వాటర్ టెస్టింగ్ పద్ధతులను కూడా పరిశీలించారు. అనంతరం డివిజనల్ ఉన్నతాధికారులు, కన్‌స్ట్రక్షన్ విభాగాధికారులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ తనిఖీలలో వాల్తేర్ డివిజన్, డివిజనల్ రైల్వే మేనేజర్ లలిత్‌బోరా, ఎలక్ట్రికల్ ఇంజినీర్ ప్రిన్సిపాల్ చీఫ్ అలోక్ సహాయ్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (కన్‌స్ట్రక్షన్) అంకుశ్ గుప్తా, సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్ లోకో షెడ్) బి, షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

మోదకొండమ్మ జాతరకు 20 బస్సులు



కండక్టర్లకు ప్రశంసాపత్రాలు అందిస్తున్న ఆర్ఎం అప్పలనాయుడు

మద్దిలపాలెం: పాడేరులో జరిగే శ్రీ మోదకొండమ్మ జాతరకు భక్తుల సౌకర్యార్థం విశాఖ నుంచి 20 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ప్రజా రవాణా శాఖ రీజినల్ మేనేజర్ బి.అప్పలనాయుడు తెలిపారు. ఈ ప్రత్యేక సర్వీసులు ఈ నెల 11 నుంచి 13వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయని, పాడేరు నుంచి కూడా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని వెల్లడించారు. మద్దిలపాలెంలోని విశాఖ ఆర్టీసీ డిపోను శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చడం డ్రైవర్ల గురుతర బాధ్యత అని స్పష్టం చేశారు. బస్సులను మంచి కండిషన్‌లో ఉంచాల్సిన బాధ్యత గ్యారేజ్ సిబ్బందిపై ఉందన్నారు. ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా డ్రైవర్లు, కండక్టర్లు సేవలు అందించాలన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా సిబ్బంది వడదెబ్బకు గురికాకుండా ఎప్పటికప్పుడు మజ్జిగ, నీరు, ఓఆర్ఎస్ తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్టీసీకి ఎక్కువ ఆదాయాన్ని తెచ్చిన విజయ నాయుడు, జి.బి.రావు, ఎం.ఎం.రావులకు ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులు అందజేశారు. డిపో మేనేజర్ కె.గంగాధర్ రావు, అసిస్టెంట్ ఇంజినీర్(మెకానికల్) కె.రామకృష్ణ, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

'సెవెన్ హిల్స్'లో హార్ట్, లంగ్ ఫెయిల్యూర్ క్లినిక్ ప్రారంభం

మహారాణిపేట: ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల రోగులకు ఆధునిక హృదయ, ఊపిరితిత్తుల రోగ నివారణ సేవలను అందించే లక్ష్యంతో.. ఎంజీఎం హెల్త్‌కేర్ శనివారం విశాఖలోని ఎంజీఎం సెవెన్ హిల్స్ హాస్పిటల్‌లో ప్రత్యేకంగా హార్ట్, లంగ్ ఫెయిల్యూర్ క్లినిక్‌ను ప్రారంభించింది. డాక్టర్ ప్రశాంత్ రాజగోపాలన్, డాక్టర్ ఉర్జితా రాజగోపాలన్ నాయకత్వంలో, చెన్నై నుంచి వచ్చిన అనుభవజ్ఞులైన వైద్యుల బృందం సహకారంతో ట్రాన్స్‌ప్లాంట్ అవసరం వచ్చే దశకు ముందే హృదయ, ఊపిరితిత్తుల సమస్యలను గుర్తించి చికిత్స చేయడమే ఈ క్లినిక్ ఉద్దేశమని డాక్టర్ కె.ఆర్.బాలకృష్ణన్ తెలిపారు. ఆసియాలో అతిపెద్ద హార్ట్, లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ కార్యక్రమాలను ఎంజీఎం నిర్వహిస్తోందని, ఇప్పటివరకు 750కి పైగా విజయవంతమైన శస్త్రచికిత్సలు జరిగాయని వివరించారు. 'ఇది ప్రాంతీయ ఆరోగ్య సంరక్షణలో ఒక కొత్త శకం'అని డాక్టర్ రమణకుమార్ అభిప్రాయపడ్డారు. ప్రపంచ స్థాయిలో ఫలితాలు అందించగల ట్రాన్స్‌ప్లాంట్ సేవలను ఇక్కడ అందిస్తున్నట్లు వివరించారు. వింగ్ కమాండర్ ఎం.కె.బోస్, డా.సురేశ్ రావు, డా.సౌమిత్రి రాయ్, సందీప్ కుమార్ లెంకా, రమేశ్ యండాడలతో సహా పలువురు ముఖ్యులు హాజరయ్యారు.

సూపర్ బజార్ పై నుంచి పడి యువకుడి మృతి



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న టూటౌన్ సీఐ ఎర్రంనాయుడు

అల్లిపురం: టర్నల్ చౌల్ట్రీ దరి సూపర్ బజార్ మేడపై నుంచి పడి యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. టూటౌన్ సీఐ ఎర్రంనాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. సాలిపేటకు చెందిన రాజేష్ అనే వ్యక్తి సూపర్ బజారు మేడపై ఇండియన్ జిమ్ నిర్వహిస్తున్నాడు. భూపేష్‌నగర్ ప్రాంతానికి చెందిన రాజు (20) రాత్రి 8.30 గంటల ప్రాంతంలో జిమ్‌కు సంబంధించిన బ్యానర్‌ను కట్టేందుకు ప్రయత్నించాడు. ఆ సమయంలో లైటింగ్ రాడ్డును పట్టుకోగా.. అది విరిగిపోవడంతో రెండో అంతస్తు పైనుంచి కిందపడిపోయాడు. దీంతో అతని తలకు తీవ్ర గాయం కాగా కేజీహెచ్‌కు తరలించారు. అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సీఐ ఎర్రంనాయుడు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

Affiliated to Dr. NTR UHS, APSAHP Council & Inter Boards
పారా మెడికల్ డైరెక్ట్ అడ్మిషన్లు
DDR COLLEGE VISAKHAPATNAM
Best Job Guaranteed Bachelor & Diploma Courses
- MPHW/GNM
- DMLT/BSC MLT
- D.ANASTESIA/DIALYSIS
- D.CATHLAB
- PHYSIOTHERAPY

✓30 Years old campus ✓100% Thery and Practicals ✓Parcticals @ KGH ✓100% Placements ✓Best College in Vizag
Website : ddrgroupinstitutions.com
8919624744, 7989758868

Education

BIBLE CLASSES
■ వేసవి బైబిల్ తరగతులు ప్రాథమిక పాఠములు నేర్పించబడును. మే 15th నుండి 31st వరకు, ప్రతిరోజు సాయంత్రం 6.30 గంటల నుండి 8.30 గంటల వరకు. మురళీనగర్, బ్యాంక్ స్ట్రీట్, విశాఖపట్నం. ఫోన్ : 97002 07070, 98853 22348 [SCA25003492]

ONE SITTING
■ One Sitting Inter and Degree Admissions, Exams Next Month, Last Chance to Apply. B.Tech, BBA, BCA & MBBS, BDS Admission Guidance Available. Ph : 79972 96796 [V- 12485]

Real Estate

■ అపార్ట్‌మెంట్‌లో పాత ఫ్లాట్స్ కొనడానికి /అమ్మడానికి & కొత్త ఫ్లాట్స్‌కై గ్రేటర్ విశాఖ మున్సిపాలిటీ పరిధిలో సంప్ర: Shine Consultant. Cont: 73821 40023 [SCA-25003528]

BUILDING CONSTRUCTION
■ Premium Quality Constructions for Duplex, Villas, Individual Houses & Appartments with Modern Interiors. Ph : 96767 62671 [SCA25003563]

FLAT FOR SALE
■ గోశాల షిప్‌యార్డ్ లే-అవుట్ పార్క్ ప్రక్కన 3BHK, 1800 Sft. కామన్‌తో ఈస్ట్ ఫేసింగ్ లగ్జరీ ఫ్లాట్స్ కలవు. రేట్ : 90 లక్షలు, వెంటనే గృహప్రవేశం చేసుకోవచ్చును. ఫోన్ : 83319 25515 [V- 2791]

■ 2BHK-1050 Sq.ft. Newly Built East Facing Flats for Sale. Near Marvel School, Bhanoji Thota, Gajuwaka, Vizag. Ph: 92345 79736 [SCA25003272]

■ 2BHK Flats for Sale 830 Sft. East Facing & Lift, Carparking, A.V.N.College Road, Vizag. Cont : 63028 61736, 79970 01188 [V- 6]

FLAT FOR SALE
1750 sft BHK, East Facing, 100% Vasthu, in Aditya Villa 2 floor, North Extension SEETHAMMADHARA with all amenities, carparking contact 95021 01366

PREMIUM FLAT FOR SALE in SIVAJIPALEM
2 BHK, 920 SFT, North facing opp: Sivaji park Road 9866122731, 9000922731

■ HARSHA RESIDENCY. 2BHK E&W 1200Sqft Full furnished 80' ft road, Venkatadri nagar, Sujatha nagar 8764366909 [HA- 555]

HOUSE FOR SALE
■ 2+2 BHK East Facing 160 Sq.Yards, G+1 Built Individual House, Near C2 Water Tank, Teacher's Layout, Sujathanagar. Ph : 70138 69236, 7995 106594 [SCA25003558]

■ Pendurthy 104 Sq.yds E/F 2 BHK, 113 Sq.Yds E/N/F Corner 2 BHK, 140 Sq.Yds N/F 3 BHK G+1 ready to Occupied Individual House for sale. Ph : 98853 62793, 79812 02680 [V- 6725]

■ VUDA 3 BHK Duplex Houses for Sale. 2400 Sft with Car Parking at Sujathanagar, Teachers layout. Contact: 98482 15235, 0891-2558326. [V-13750]

LAND FOR SALE
■ అర్జెంట్ సేల్ : భోగాపురం ఎయిర్‌పోర్ట్ నుండి శ్రీకాకుళం వెళ్ళే హైవేరోడ్డు ప్రక్కన సెంటు 1 లక్ష, హైవే రోడ్డుకి 5 కి.మీ. దూరంలో సెంటు 45 వేలు, ఎలాంటి బేరాలు లేవు, స్పాట్ రిజిస్ట్రేషన్ అవుతుంది. ఫోన్ : 76619 73283, 80087 09765 [V- 2007]

PLOT FOR SALE
■ అతి తక్కువ ధరకే ఇంటి స్థలం. గాజువాక దగ్గరలో, GVMC పరిధిలో 90, 100, 150 గజాలు ప్లాట్లు కలవు గజం ధర : 5,999/-, రిజిస్ట్రేషన్ ఫ్రీ. ఫోన్ : 91601 91101 [SCA25003319]

■ పెందుర్తి – ఆనందపురం హైవే గండిగుండం దగ్గర రామవరంలో 16 సెంట్లు (N/F), నీలకుండీలు - గిడిజాలలో ఉడా అప్రూవ్ 267, 356, 623, 1242, 2484 గజాలు 2 రోడ్లు N/S/F 60 అ॥ రోడ్డు. దేవరాపల్లి - ఆనందపురం - బల్లంకిలో 580 గజాలు, గజం ధర : 2800/-. ఫోన్ : 98851 66445 [SCA25002749]

■ భోగాపురం ఎయిర్‌పోర్ట్ దగ్గర VUDA లేఅవుట్‌లో 200 చ॥గ॥ అమ్మకానికి కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ఫోన్ : 97059 40444 [SCA25002947]

■ Site for sale 191 sq yards North west corner Baba College road Last busstop, p.m.palem Cont.No. 924860611t5 [SCA25003188]

LONG LEASE
30,000 Sft. Commercial purpose usefull for COLLEGE, OFFICE, LODGE, FUNCTION HALL etc.. at N.A.D.Kotha Road Jn. Alpha Hotel Back side 83418 89449

TOLET
■ To-Let for OFFICE SPACE First floor 400+250 sft, Second Floor 600 sft Highway Facing Gurudwara, Vizag. Ph: 9676767788. [SCA-25003174]

■ కమర్షియల్ బిల్డింగ్ అద్దెకు కలదు. విజయనగరం మూడు లాంతర్లు, శ్రీ పైడితల్లి అమ్మవారి గుడి దగ్గర, యూనియన్ బ్యాంక్ పైన, ఎం.జి. రోడ్డు చందన బిల్డింగ్ 43x65 Fts (2795 Sft) 1st floor, 43x65 Fts (2795 Sft) 2nd floor అడుగులతో క్లాత్ షోరూమ్స్, జ్యూవెలరీ, కార్పొరేట్ ఆఫీసస్, బ్యాంకులకు ఇవ్వబడును. Cont: 98481 93839, 97030 98899 [SCA25003553]

TO-LET / COMMERCIAL
■ GF, 2300 Sft., Commercial Space for Rent, AC with Cabins, Near Central Library, Dwarakanagar, Ph : 85229 79999, 98493 62678 [V- 34]

Services

BUSINEE OFFER
■ పెట్టుబడిదారులకు నచ్చకపోతే 2 సం॥ల తరువాత తిరిగి పొందే పద్ధతిలో బహు చక్కని వ్యాపార అవకాశంనకు "పెట్టుబడిదారులు" కావలెను. 63001 72408 [V- 2783]

GOLD LOANS
■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 13756]

HOSTEL FOR RENT
■ Running Hostel for Rent at Anjaya Nagar, Gachibowli, Hyderabad, Telangana, 33 Rooms, 84 People are there. Call Ph: 9849034815 [HA-135]

CHANGE OF NAME
I, SHAIK SHAHUL HAMEED S/o ADBUL ALLAVUDDIN, Aged 40 years, Muslim, R/o: Saraswathi Street, Narsipatam Town & Mandal, Anakapalli Dist. do here by solemnlyaffirm and state on oath as follows: I do here by declare that My Father original name is ABDUL ALLAVUDDIN. By mistake my father name is wrongly noted in my Passport No. L5022490 records as SHEIK ALAVUDDIN ABDUL instead of ABDUL ALLAVUDDIN. I do here by declar that my Father name is only ABDUL ALLAVUDDIN.

CHANGE OF NAME
I, RAJAT KUMAR HIAL S/O PREM PATRA HIAL (LATE), Resident at D.NO: 65-1-185, Srinivas Nagar, Coromandal Gate, Sriharipuram, Visakhapatnam, Andhra Pradesh - 530011, My daughter's name was mentioned as GRACY HIAL instead of FAITH HIAL in GVMC RECORDS in Form-5, her correct name is FAITH HIAL for All purpose vide affidavit dated 07/05/2025

OLD AGE HOME
■ విశాఖ లైఫ్ కేర్ : సీతమ్మధార డాక్టర్స్ కాలనీలో వృద్ధులకు, మంచాన ఉన్నవారికి ఆధునిక వసతులతో పాటు భోజన, డాక్టర్స్, నర్స్, ఆయా సదుపాయం, మీ ఇంటివద్దకే మా సేవలు. ఫోన్ : 98482 99968, 88975 76889 [V- 12483]

Wanted

■ మీ ఇంటివద్దనే వుంటూ Universal కంపెనీకి వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. జీతం: 25-30వేలు వరకు సంపాదించుకోండి. అడ్రస్ వాట్సాప్ చేయండి. సెల్: 95504 67459. [M-1268571]

■ LIC ఏజెంట్ / మహిళా కెరీర్ ఏజెంట్‌గా చేరండి. మహిళలకు నెలకు 7000/- & జెంట్స్‌కు 6000/- మరియు ఆకర్షణీయమైన కమిషన్ పొందండి. వాలంటీర్స్ చేరవచ్చు. వివరాలకు 98480 17499. [V- 2795]

■ కావలెను. కేర్ టేకర్స్ (M/F), నర్సులు, ఆయాలు విజయవాడలో పేషంట్ల ఇళ్ళ వద్దనే ఉండి చూసుకొనుటకు మరియు షిఫ్ట్‌ల వారిగా చూసుకొనుటకు జీతం+వ+భో. ✆ 91608 35559, 78158 35561 [B-58]

■ ప్రముఖ బ్యూటీ సెలూన్ నందు పనిచేయుటకు 30 సం॥లోపు గల ఫిమేల్ హెల్పర్స్ కావలెను. Qlf: ఇంటర్, జీతం : 18000/- అనుభవం అవసరం లేదు. ఫోన్ : 79954 63704 [SCA25003549]

■ విజయవాడలో A/C Rental Events కంపెనీకి డ్రైవింగ్ తెలిసిన హెల్పర్స్, A/C టెక్నీషియన్స్ కావలెను. జీ: 20-25000/- భో+వసతి+ఫ్రీ ట్రైనింగ్. ✆ 99660 44671 [B-1270235]

■ ప్రముఖ ఆఫీసు నందు పనిచేయుటకు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. బైక్, జీతం: 15000/- - 20000/-. సంప్ర॥ 9390916550, 7569756990 [SCA25003539]

డాక్యుమెంట్ పోయినవి
నేను కంపట్ల పార్వతీశ్వరరావు S/o. కంపట్ల లక్ష్మణరావు MIG-80, ఆటోనగర్ మా డాక్యుమెంట్ నెం. 11685/1983 మేము ఇల్లు మారేటప్పుడు ఆటోనగర్ నుండి నాతయ్యపాలెం వెళ్లేటప్పుడు డాక్యుమెంట్లు కనిపించకుండా పోయినవి. 08.05.2025న పోయినవి కావున ఎవరికైనా దొరికినయెడల అందజేయవలసినదిగా కోరుచున్నాను. వారికి తగిన పారితోషకం కూడా ఇవ్వబడును. ఫోన్ : 95050 70075, 96762 65255

CHANGE OF NAME
I, SHAIK SHAHUL HAMEED S/o ABDUL ALLAVUDDIN, Aged 40 years, muslim, R/o Saraswathi Street, Narsipatam Town & Mandal, Anakapalli Dist. do here by solemnlyaffirm and state on oath as follows: I do here by declare that My wife original name is SHAIK SAREEN. By mistakemy wife name is wrongly noted in my Passport No. L5022490 records as SHEIK SCREEN instead of SHAIK SAREEN. I do here by declar that my wife name is only SHAIK SAREEN.

CHANGE OF DATE BIRTH OF FATHER
I, BABU MK father of No JC 442984X Rank NB SUB Name SUBEESH MK resident of Mangadan Kandiyil House, Kunnamangalam Vill, Kunnamangalam MIE - PO, Kozhikode Taluk, Kozhikode Dist, Kerala State, PIN-673571 have changed my date of birth from 30 May 1960 (Existing date of birth of father as per official record) in to 01 Jan 1961 (Proposed/ adopted new date of birth of father) vide affidavit dated 25/04/2025

CHANGE OF NAME OF MOTHER
I, SUMATHI Mother of No JC 442984X Rank NB SUB Name SUBEESH MK resident of Mangadan Kandiyil House, Kunnamangalam Vill, Kunnamangalam MIE PO, Kozhikode Taluk, Kozhikode Dist, Kerala State, PIN673571 have changed my name from SUMATHI (Existing name of mother as per official record) in to SUMATHI C (Proposed / adopted new name of mother) vide affidavit dated 25/04/2025

CHANGE OF DATE BIRTH OF MOTHER
I, SUMATHI C Mother of No JC442984X Rank NB SUB Name SUBEESH MK resident of Mangadan Kandiyil House Kunnamangalam Vill, Kunnamangalam MIE PO, Kozhikode - Taluk, Kozhikode Dist, Kerala State, PIN -673571 have changed my date of birth from 26 Feb 1965 (Existing date of birth of mother as per official record) in to 01 Jan 1964 (Proposed new date of birth of mother) vide affidavit dated 25/04/2025

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌లో వృద్ధులను పేషెంట్లను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం జీ: 18k Ph: 9160900024, 9640400073 [SCA25003536]

■ షిరిడీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడీ సూపర్‌వైజర్స్, నర్సులు, ఆయాలు, భార్యాభర్తలు డ్రైవర్స్ కావలెను. Ph: 9391036931, 9246585901 [HA-15188]

సాక్షి క్లాసిఫైడ్స్
లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

మురళీనగర్, మాధవధార	90101 33346
NAD, కంచరపాలెం	90108 10033
గోపాలపట్నం, పెందుర్తి	70759 89701
సీతమ్మధార, ద్వారకానగర్	90100 55116
దాబాగార్డెన్స్, జగదాంబ / MVP కోలనీ, మద్దిలపాలెం	90101 96663
గాజువాక	97059 33394

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.